ప్రకాశం జిల్లా. తేది:09.10.2024

ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్. దామోదర్ ఐపీఎస్ గారి ఉత్తర్వులు మేరకు, తేది.20.09.2024 నాడు దొడ్డవరపాడు గ్రామానికి చెందిన బెజవాడ శ్రీరామూర్తి అను అతని పంచాయితీలో 7.5 లక్షల వరకు అవినీతి చేసినాడని మరియు ఎంతోమంది పొలాలు ఆక్రమించి, పాస్ బుక్కులు తయారు చేసు కొన్నాడని, ఆ గ్రామ పంచాయతీలో సుమారు 2 కోట్ల వరకు అవినీతి చేసినాడని, సైబర్ నేరస్తులు తాము DGP ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నామని, అక్కడ విషయాలన్నీ మాకు తెలుసు, పాత ఎస్పీ గారు కూడా మాకు క్లోజ్, 10 లక్షలు ఇస్తే నీ మీద ఎటువంటి కేసు లేకుండా చేస్తామని ఫిర్యాదుదారుడైన శ్రీ రామూర్తిని డిమాండ్ చేసినట్లు, అతని మీద కేసు లేకుండా చేస్తాము అని బెదిరించినట్లు, ఫిర్యాదిని అతని భార్యని బెదిరించి, ఫిర్యాదు వద్ద నుండి, Rs 10,000/- రూపాయలు ఫోన్పే ద్వారా కొట్టించుకున్నారు.

అంతట ఈ విషయం మీద ఫిర్యాదారుడు ఈ విషయమై జిల్లా ఎస్పీ గారిని కలవగా, ఎస్పీ గారు ఆదేశాల మేరకు వెనువెంటనే కేసును రిజిస్టర్ చేసి, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, మద్దిపాడు ఎస్సై సమగ్ర దర్యాప్తు ప్రారంభించడం అయింది.

తేదీ 08.10.2024 తేదీన సాయంత్రం 17.30 గంటల సమయంలో మద్దిపాడు పోలీస్ స్టేషన్ ఎస్సై గారు వారి క్రైమ్ నెంబర్ 196/2024 U/s 351(2),79,308(2), 49 BNS కేసులో ముద్దాయిలు అయిన 1) పెరుసోముల వీరనారాయణ ,30 సంవత్సరాలు, మరియు అతని తండ్రి 2) .పెరు సోముల సత్యనారాయణ అనువార్లు, మారంవారి వీధి, అద్దంకి టౌన్ & మండలం , బాపట్ల జిల్లా అనువారిని , మద్దిపాడు మండలం, సీతారాంపురం గ్రామ పరిధిలో NH -16 (గుంటూరు To ఒంగోలు రోడ్డులో) కొప్పాలు సెంటర్ నందు పై తేదీ సాయంత్రం పైవారిని SI గారు పట్టుకొని విచారించి, కోప్పాలు సెంటర్ వద్ద, అరెస్టు చేయడమైనది. ఈ కేసులో దొడ్డవరప్పాడు గ్రామనికి చెందిన ముల్లూరి మురళి అనే వ్యక్తిపై కూడా విచారణ జరుగుతుంది. పెరుసోముల వీరనారాయణ పిర్యాది వద్ద నుండి తీసుకున్న 10,000/- (Ten Thousand) డబ్బులను అతని వద్ద నుండి రికవరీ చేయడమైనది.

ప్రజలకు తెలియజేయునది ఏమనగా, మీకు ఈ విధంగా ఎవరైనా అపరిచితులు మీకు ఫోన్ చేసి మేము "డిజిపి ఆఫీస్" నుంచి మాట్లాడుతున్నాము మేము "సిబిఐ ఆఫీస్" నుంచి మాట్లాడుతున్నాము మేము బెంగళూరు "కమిషనరేట్" నుంచి మాట్లాడుతున్నాము, మీ వాళ్ళు మా దగ్గర అరెస్టయి ఉన్నారు. మీ వాళ్ళు పలానా కేసులో ఇరుక్కున్నారు, మీరు లంచాం తీసుకుని ఉన్నారు, మీ అబ్బాయి దగ్గర డ్రగ్స్ పడుకోవడం జరిగింది, మొదలైన వివిధ రకాలు అయిన కారణాలు చూపి మిమ్మల్ని భయపెట్టిచు ఫోన్ చేస్తే వారికి స్పందించకండి, వెనువెంటనే మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ ని సంప్రదించండి.

పై అరెస్ట్ అయిన ముద్దాయిలను ఈరోజు ఒంగోలు JFCM స్పెషల్ మొబైల్ కోర్టులో హాజరు పరిచి, రిమాండుకు కు పంపడమైనది. గతంలో కూడా పై వారి మీద ఈ విధంగానే మోసాలు చేసిన నేర చరిత్ర వున్నది, వారిపైన రాచకొండ పోలీస్ స్టేషన్ హైదరాబాద్ సిటీ, Cr.NO 178/2022 u/s 417,419,420 IPC, 6 C,66 D, ITA Act of 2000, 2008 మరియు విజయనగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో Cr.No 297/2019 u/s 420,r/w 34 IPC of Vijayanagaram I Town PS, రెండు కేసులు నమోదు అయి వున్నవి, సదరు కేసులు కోర్టు లో పెండింగ్ లో వున్నవి.